




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక


శుక్రవారం,
నవంబర్ 29, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-


## 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

### కీలక బిల్లును ఆమోదించిన ఆస్ట్రేలియా పార్లమెంటు

- జాబితాలో యూట్యూబ్‌కు మాత్రం మినహాయింపు
- వయసు ధ్రువీకరణ బాధ్యత సంబంధిత వేదికలదే
- ఉల్లంఘిస్తే రూ.280 కోట్ల జరిమానాలు
- పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యం రీత్యా నిర్ణయం
- తల్లిదండ్రులు మద్దతివ్వాలి: ప్రధాని అల్బనీస్




2లో

## పల్లెల్లో ఇథనాల్ చిచ్చు!

### రాష్ట్రంలో ఇథనాల్ బ్లెండింగ్ పరిశ్రమలపై వ్యతిరేకత

### కాలుష్యకారక పరిశ్రమలు వద్దంటూ రైతుల ఆందోళన

- తమ ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందంటూ నిరసనలు
- ఇప్పటికే చిత్తనూరులోని జూరాల ఆర్గానిక్ ఫార్మ్‌లో ఇథనాల్ తయారీ
- మక్తల్, గద్వాలలో నిర్మాణం ప్రారంభం.. మరికొన్నిచోట్ల సన్నాహాలు
- కాలుష్యం వెలువడుతోందంటూ రైతు కమిషన్‌కు ఫిర్యాదులు



2లో



## ఇక నాపై కేసులు నమోదు చేయొద్దు!

హైకోర్టుకు రాంగోపాల్ వర్మ.. విచారణ వాయిదా

2లో

# పాఠశాలలు, గురుకులాలను తరచూ తనిఖీ చేయండి



- విద్యార్థులను కన్నబిడ్డల మాదిరిగా చూడాలి
- పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం ఇవ్వాలి
- కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనలు
- కలుషిత ఆహార ఘటనలపై సీఎం తీవ్ర ఆగ్రహం
- బాధ్యులపై వేటు వేయాలని ఆదేశం

హైదరాబాద్, నవంబరు 28 : విద్యార్థులను కన్నబిడ్డల్లా చూడాలని.. వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వద్దని సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. తరచూ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలను తనిఖీ చేసి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడంతో పాటు, పిల్లలకుపౌష్టికాహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ.. ప్రభుత్వాన్ని

(మిగతా 2వ పేజీలో)



# ఎంపీగా ప్రమాణం చేసిన ప్రియాంకా

- లోక్‌సభలో కొత్త కళ
- గ్యాలరీ నుంచి వీక్షించిన సోనియా
- పార్లమెంటులోకి వస్తుండగా ఫొటోలు తీసిన అన్న రాహుల్‌గాంధీ
- ఇండియా కూటమిలో చిచ్చు! కాంగ్రెస్‌కు రబ్బర్ స్టాంపుగా ఉండం
- పార్లమెంటు స్తంభనపై మమత ఆగ్రహం
- అతివిశ్వాసంతోనే మహారాష్ట్రలో ఓటమి
- అనంతరరం యథావిధిగా విపక్ష సభ్యుల నినాదాలు
- సభను వాయిదా వేసిన స్పీకర్

న్యూఢిల్లీ, నవంబరు 28 : కాంగ్రెస్ నేతలు ప్రియాంక, రవీంద్ర వసంత్ రావు చవాన్ గురువారం లోక్‌సభ సభ్యులుగా ప్రమాణం చేశారు. కేరళలోని వయనాడ్ నుంచి ప్రియాంక, మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి రవీంద్ర ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన విషయం తెలిసిందే. ప్రియాంక విజయంతో నెహ్రూ-గాంధీ కుటుంబానికి చెందిన ముగ్గురు సభ్య లు సోనియా, రాహుల్, ప్రియాంక పార్లమెంటులో ప్రవేశించినట్లయింది. కేరళ సంప్రదాయానికి చెందిన కసావూ చీర ధరించిన ప్రియాంక పార్లమెంటులో ప్రవేశించినప్పటి నుంచీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎంపీలతో పాటు మీడియా ప్రతినిధులు తన వెంట నడుస్తుండగా.. పార్లమెంటులోకి ప్రవేశిస్తున్న ప్రియాంకను సోదరుడు రాహుల్ గాంధీ తన మొబైల్‌లో ఫొటోలు తీశారు. ప్రియాంక రాజ్యాంగం చేతబూని, హిందీ లో ప్రమాణ స్వీకారం చేస్తుండగా ఆమె తల్లి, రాజ్యసభ సభ్యురాలు సోనియా, భర్త రాబర్ట్ వాద్రా గ్యాలరీ నుంచి తిలకించారు. భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయతను పాటిస్తానని ఆమె ప్రమాణం చేసినప్పుడు రాహుల్, ఇతర కాంగ్రెస్ సభ్యులు బల్లలు చరిచి హర్షధ్వానాలు చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వయనాడ్ నియోజకవర్గం నుంచి ప్రియాంక 4,10,931 ఓట్ల

(మిగతా 2వ పేజీలో)

## సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన హేమంత్ సోరెన్

- 14వ ముఖ్యమంత్రిగా ప్రమాణం
- ప్రమాణం చేయించిన గవర్నర్ సంతోష్‌కుమార్ గంగ్వార్
- కార్యక్రమానికి హాజరైన కూటమి నేతలు





## ఎల్లుండి తెలంగాణలో స్కూళ్ల బంద్!



## కేటీఆర్ మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారు

బీఆర్ఎస్ గురివింద గింజ తరహాలో వ్యవహరిస్తోంది

కాంగ్రెస్‌తో కలిసి పనిచేసింది వారే: కిషన్‌రెడ్డి



## రాజ్యాంగం ప్రకారమే ఉత్తర్వులు

'ఫిరాయింపుల' మీద స్పష్టం చేసిన హైకోర్టు

# ఎంపీగా ప్రమాణం చేసిన ప్రియాంకా

భారీ మెజారిటీతో గెలిచారు. దీంతో ఉత్తరాదిలోని రాయబరేలీకి రాహుల్ గాంధీ, దక్షిణాదిలోని వయనాడుకు ప్రియాంక ప్రాతినిధ్యం వహిస్తున్నట్లయింది. 1999 నుంచి రాజకీయాల్లో ఉన్న ప్రియాం క తొలుత తన తల్లి సోనియా నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారానికే పరిమితమయ్యారు. 2004లో సోనియాతో పాటు రాహుల్ నియోజకవర్గంలో కూడా ప్రచారం చేశారు. 2009లో ఆమెను అధికారికంగా తూర్పు ఉత్తరప్రదేశ్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, 2020లో జాతీయ స్థాయిలో ప్రధాన కార్యదర్శిగా నియమించారు. దాదాపు పాతికేళ్లుగా రాజకీయాల్లో ఉన్న ప్రియాంక(52) తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలో నిలిచి, గెలిచారు. ప్రియాంక 1972 జనవరి 12న ఢిల్లీలో జన్మించారు. 1997లో ఆమె ఢిల్లీకి చెందిన వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాను పెళ్లి చేసుకున్నారు. వారికి ఇద్దరు పిల్లలు రెహాన్, మిరయా ఉన్నారు.

**గందరగోళం, వాయిదా**

లోక్‌సభలో ఉదయం 11 గంటలకు ప్రి యాంక, రవీంద్ర ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే అదానీ కుంభకోణం, సంభాల్ హిం సాకాండపై యథాప్రకారం గందరగోళం చెలరేగింది. ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి ప్రవేశించడంతో తొలుత 12 గంటలకు వాయిదా వేసిన స్పీకర్ ఓం బిర్లా తర్వాత శుక్రవారానికి వా యిదా వేశారు. అదానీ సంస్థకు వ్యతిరేకంగా వచ్చిన ఆరోపణలపై చ ర్చించాలన్న కాంగ్రెస్ సభ్యుల డిమాండ్‌ను స్పీకర్ అంగీకరించలేదు. ప్రశ్నోత్తరాల తర్వాత ఈ అంశంపై చర్చించవచ్చని స్పీకర్ చెప్పగా.. సభ్యులు అంగీకరించలేదు.

**కాంగ్రెస్‌కు రబ్బర్ స్టాంపుగా ఉండం: మమత**

కోల్‌కతా/ముంబై, నవంబరు 28: మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు విపక్ష ఇండియా కూటమిలో లుకలుకలు రేపుతున్నాయి. కాంగ్రెస్ ఆధిపత్య ధోరణిపై పశ్చిమ బెంగాల్ సీఎం, టీఎంసీ అధినాయకురాలు మమతా బెనర్జీ గుర్రుగా ఉన్నారు. ముఖ్యంగా అదానీ వ్యవహారంలో ఏకపక్షంగా పార్లమెంటును స్తంభింపజేయడం ఆమె అసంతృప్తిగా ఉన్నారు. తమ రాష్ట్ర సమస్యలను ప్రస్తావించేందుకు సభలు సజావుగా నడవాలని ఆమె గట్టిగా కోరుకుంటున్నారు. ఇందుకోసం పార్లమెంటులో స్వతంత్రంగా వ్యవహరించాలని భావిస్తున్నారు. కాంగ్రెసకు టీఎంసీ రబ్బర్ స్టాంపుగా ఉండదని తాజాగా తమ ఎంపీలకు తేల్చిచెప్పారు. ఇద్దరం కూటమిలో ఉన్నా.. కాంగ్రెసతో తమకు ఎన్నికల పొత్తు లేదని.. ఆ పార్టీ తీసుకునే ఏకపక్ష నిర్ణయాలను అంగీకరించాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. అటు మహా వికాస్ అఘాడీలో కీలక పక్షమైన ఉద్ధవ్ శివసేన కూడా కాంగ్రె స్ తీరుపై మండిపడింది. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో 13 సీట్లు గెలుచుకున్న ధీమాతో అతి విశ్వాసంతో వ్యవహరించిందని.. కానీ పరాజయం పాలైందని శాసనమండలిలో విపక్ష నేత అంబాదాస్ దన్వే అన్నారు.



# కాంగ్రెస్‌తో బీజేపీ నేతలు కలిసికట్టుగా పనిచేస్తున్నారు

**చీకటి రాజకీయ ప్రయోజనాల కోసం చేతులు కలిపారు**
**అన్నదాతలను నిండా ముంచి రైతు పండుగ చేస్తున్నారు**
**జ్యోతిబా పూలే వర్ధంతి కార్యక్రమంలో కేటీఆర్**




హైదరాబాద్: 'మీ కమలం నేతలు కాంగ్రెస్ నేతలతో కలిసికట్టుగా పని చేస్తున్నారు. చోటేభాయ్‌కు వ్యూహకర్తలుగా, కాంగ్రెస్ కట్టర్ కార్యకర్తలుగా విశ్రమించకుండా పనిచేస్తున్నారు. చీకటి రాజకీయ ప్రయోజ నాల కోసం చేయి కలిపి చోటేభాయ్‌తో కలిసి పనిచేస్తున్నారు'అని బీజేపీ నేతలను ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. బీజేపీ నేతలు కలిసి కట్టుగా పనిచేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన వ్యాఖ్య లపై కేటీఆర్ 'ఎక్స్'వేదికగా విమర్శలు చేశారు. 'రాష్ట్రంలో ఎన్ని అరాచకాలు జరిగినా ఒక్కరూ నోరు మెదపరు. రేవంత్ మీద ఈగ వాలకుండా కాపాడుకుంటారు. హైడ్రా మంచిదని, మూసీ కావాలని అంటారు. పిల్లలు చనిపోయినా, రైతు గుండె పగిలినా, గిరిజనులను చెరపట్టినా, చప్పట్లు కొడతారు. తెలంగాణలో కాంగ్రెస్ చేతిలోనే కమలం ఉంది. కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. సమస్యలపై నిలదీస్తే నిర్బంధం విధిస్తూ.. బడి పిల్లలకు బాసటగా నిలిచిన వారిపై కేసులు పెడుతున్నారు. గురుకుల విద్యా సంస్థల్లో సమస్యలు, విద్యార్థుల ఆత్మహత్యలు, పిల్లల మరణాలపై గళమెత్తితే గొంతు నొక్కుతున్నారు. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారు' అని కేటీఆర్ విమర్శించారు. 'రైతు భరోసాకు ఎగనామం పెట్టి రుణమాఫీ పేరిట పంగనామాలు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గు లేకుండా రైతు పండుగలు చేస్తోంది. రైతులను నిండా ముంచి విజయోత్సవాలు చేసుకుంటోంది. కాకిలెక్కలు, కల్లబొల్లి కబుర్లతో ఎల్లకాలం వెళ్లదీయాలనే ప్రభుత్వ కుట్రలు ఎంతోకాలం సాగవు'అని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణభవన్‌లో జరిగిన మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొని నివాళి అర్పించారు. శుక్రవారం తెలంగాణభవన్‌లో జరిగే దీక్షాదివస్ ఏర్పాట్లను మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహమూద్ అలీ, పొన్నాల లక్ష్మయ్యతో కలిసి కేటీఆర్ పరిశీలించారు.

# రైతన్నలూ.. ఆయిల్‌పాం సాగు చేయండి

**మొదటి మూడేళ్లు పెట్టుబడి ప్రభుత్వానిదే.. అంతర పంటలు వేస్తే బోనస్**
**మహబూబ్‌నగర్ రైతు సదస్సులో వ్యవసాయ మంత్రి తుమ్మల**

మహబూబ్‌నగర్: 'రైతులంతా ఆయిల్‌పాం సాగుపై దృష్టి పెట్టాలి. మొదటి మూడే ళ్లు మీకు పెట్టుబడి పెట్టే బాధ్యత మాది. అంతర పంటలు వేస్తే బోనస్ ఇచ్చే బాధ్యత కూడా మాదే. మీ పంటను ఇంటి వద్దే కొనిపించే బాధ్యత తీసు కుంటాం. వెంటనే మీ ఖాతాలో డబ్బులు వేస్తాం. పామాయిల్ పంట వేయండి.. మీ బతుకుల్లో వెలుగులు నింపలేకపోతే వ్యవసాయ శాఖపరంగా మీరు ఏ శిక్ష విధించినా దానికి సిద్ధంగా ఉంటాం. రైతులకు నష్టం రాకుండా చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది' అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్‌లో మూడు రోజుల రైతు పండుగ సదస్సును పద్మశ్రీ అవార్డుగ్రహీత, రైతు వెంకటరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సదస్సులో మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ఆధునిక వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు, ఆహార పదార్థాలకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించేలా మైదానంలో ఏర్పాటు చేసిన 117 స్టాళ్లు, ఎగ్జిబిట్‌లను తిలకించిన అనంతరం సదస్సులో మంత్రి తుమ్మల మాట్లాడారు. రాష్ట్రానికి అప్పులు, కష్టాలు ఉన్నా రైతాంగాన్ని ఆదుకోవడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నట్లు తెలిపారు. రైతులు తమకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని, వచ్చే నాలుగేళ్లలో అనుకున్న వ న్నీ చేసి అన్నదాతల చేత శెభాష్ అనిపించుకుంటా మని మంత్రి తుమ్మల చెప్పారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్లు వ్యవసాయాన్ని ఎలా ఆగం చేశారో, ఈ పది నెలల్లో ఏ రకంగా ఆదుకున్నామో ఈ నెల 30న జరి గే సభలో సీఎం రేవంత్‌రెడ్డి చెబుతారని తుమ్మల తెలిపారు. రైతులను సమీకరించి సంక్రాంతికి ముందే రైతు పండుగను నిర్వహించుకుంటామన్నారు. ఉమ్మడి ఏపీలో 2003-04లో వ్యవసాయం దండగ అని ప్రచారం జరిగితే 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమైన ప్రాజెక్టు లను చేపట్టి కొంత వరకు పూర్తి చేశారని.. వ్యవసాయం దండగ కాదు.. పండగని నిరూ పించారని మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా ఇన్ చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొ న్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం వ్యవసా య రంగాన్ని నిర్లక్ష్యం చేసినా ప్రస్తుత ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలు తీసుకొన వాటిని సాకారం చేసుకుంటూ ముందుకు సాగుతోందన్నారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ రైతులు సేంద్రియ వ్యవసాయం చేయడం వల్ల పెట్టుబడులు తగ్గి లాభాలు పెరుగుతాయన్నా రు. రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెలేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## పాఠశాలలు, గురుకులాలను తరచూ తనిఖీ చేయండి

అప్రతిష్ఠపాలు చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని సీఎం హెచ్చరించారు. వసతి గృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించి విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని, వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**విద్యా కమిషన్ పర్యటన**

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యా కమిషన్ పర్యటించనుంది. కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి నేతృత్వంలో సభ్యులు విశ్వేశ్వర్, వెంకటేశ్, జ్యోత్స్న గురువారం మొదలుపెట్టిన ఈ పర్యటన డిసెంబరు 7 దాకా సాగనుంది.

## సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన హేమంత్ సోరెన్

ముఖ్యమంత్రిగా జేఎంఎం నేత హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. దీంతో హేమంత్ సోరెన్ రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. రాజధాని రాంచీలోని మొరహాబాద్ మైదానంలో గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. హేమంత్ సోరెన్ నాలుగోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది ప్రారంభంలో భూకుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జనవరి 31న ఈడీ అతనిని అరెస్ట్ చేసింది. సీఎం పదవికి రాజీనామా చేసిన అతను ఐదు నెలల తర్వాత జైలు నుంచి విడుదలయ్యారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో 81 స్థానాలు ఉండగా జేఎంఎం 34 చోట్ల విజయం సాధించింది. బీజేపీ 21, కాంగ్రెస్ 16, ఆర్జేడీ 4, సీపీఐ(ఎంఎల్)(ఎల్) 2, ఏజేఎస్‌యూపీ, లోక్ జన శక్తి పార్టీ (రాంవిలాస్ పాశ్వాన్), జేఎల్‌కేఎం, జేడీయూ పార్టీలు ఒక్కో సీటు చొప్పున గెలిచాయి.

## శాస్త్రోక్తంగా రామ్మూర్తి నాయుడి కర్మక్రియలు

బీసీ జనార్దన్‌రెడ్డి, కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎస్.సవిత, వాసంశెట్టి సుభాషలతో పాటు రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, డిప్యూటీ స్పీకరు రఘురామకృష్ణరాజు, మాజీ మంత్రులు చినరాజప్ప, దేవినేని ఉమా తదితరులు నారావారిపల్లికి వచ్చారు.

**శేషాచల లింగేశ్వర స్వామిని దర్శించుకున్న సీఎం**

కుటుంబంలో ఎవరైనా మరణిస్తే కర్మక్రియల అనంతరం శివాలయాన్ని దర్శించి పూజలు చేయడం సంప్రదాయం. దానికనుగుణంగా సాయంత్రం 5 గంటలకు శేషాపురంలోని శేషాచల లింగేశ్వర స్వామి ఆలయంలో సీఎం చంద్రబాబు పూజలు చేశారు. ఆయన వెంట సతీమణి భువనేశ్వరి, కుమారుడు లోకేశ్, సోదరి హైమావతి, రామ్మూర్తి నాయుడి సతీమణి ఇందిర, కుమారులు రోహిత్, గిరీష్, భువనేశ్వరి సోదరి లోకేశ్వరి తదితరులున్నారు.

**బంధుమిత్రులకు రాత్రి భోజనం**

గురువారం రాత్రి స్వగ్రామంలోని, అలాగే చుట్టుపక్కల గ్రామాల్లోని బంధుమిత్రులకు సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా భోజనం ఏర్పాటు చేశారు. తానూ వారితో కలిసి భోజనం చేశారు.

**జిల్లా అభివృద్ధిపై సమీక్ష**

ఓవైపు తమ్ముడి కర్మక్రియల కార్యక్రమాల్లో పాల్గొంటూనే మరోవైపు జిల్లా అభివృద్ధి పనులపైనా సీఎం చంద్రబాబు దృష్టి సారించారు. నారావారిపల్లిలోని తన నివాసంలో గురువారం సాయంత్రం 4.30 నుంచి 5 గంటల వరకు కలెక్టర్ సహా ముఖ్య అధికారులతో సమావేశమై జిల్లా అభివృద్ధి గురించి సమీక్షించారు. అవసరమైన దిశా నిర్దేశం చేశారు.

**హాజరైన నందమూరి కుటుంబీకులు**

రామ్మూర్తినాయుడి కర్మక్రియలకు ఎన్టీఆర్ తనయులు నందమూరి జయకృష్ణ, నందమూరి మోహనకృష్ణతో పాటు నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర, నందమూరి సాయికృష్ణ సతీమణి, నందమూరి హరికృష్ణ కుమార్తె సుహాసిని, ఎన్టీఆర్ కుమార్తెలు దగ్గుబాటి పురందేశ్వరి, లోకేశ్వరి తదితరులు నారావారిపల్లెకు వచ్చారు.

## రాష్ట్రంలో బాధాకరమైన పరిస్థితులు నెలకొన్నాయి: జగన్

పేకాట క్లబ్ లు కనిపిస్తున్నాయని జగన్ అన్నారు. లిక్కర్, ఇసుక స్కామ్ లు కొన సాగుతున్నాయని చెప్పారు. ప్రజలకు మంచి చేయాలని ప్రతి అడుగు వేశామని చెప్పారు. వివక్ష లేకుండా ప్రతి పథకాన్ని ఇంటి వద్దకే డోర్ డెలివరీ చేశామని తెలిపారు. రాష్ట్రానికి ఉన్న ఆదాయం కాకుండా... ఇంకా అదనపు ఆదాయం వచ్చేలా చేయడాన్ని సంపద సృష్టి అంటారని జగన్ చెప్పారు. వైసీపీ హయాంలో సంపద సృష్టి జరిగిందని తెలిపారు. మూడు పోర్టుల నిర్మాణం వేగంగా జరిగిందని చెప్పారు. ఆ పోర్టుల నిర్మాణం పూర్తి కావచ్చిందని... వీటి వల్ల ఆదాయం పెరుగుతుందని, ఉద్యోగాలు వస్తాయని తెలిపారు.

## కేటీఆర్ మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారు

వ్యా ఖ్యానించారు. పదేళ్ల పాటు బీఆర్ఎస్ అనుసరించిన మోసపూరిత విధానాలనే.. ఇవాళ కాంగ్రెస్ కాపీ కొట్టి ఏడాదిగా అనుసరిస్తున్న మాట వాస్తవం కాదా? కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ మొద లైన బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన కుంభకోణా లు, కేసుల విషయంలో పురోగతి లేకపోవడమే ఎవ రితో ఎవరు కలిసున్నారని చెబుతోంది' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీజేపీ ఒక సిద్ధాంతం ఆధా రంగా ఎదిగిన పార్టీ అని.. జాతీ యవాదం, అంత్యో దయ వంటి నినాదాలతో పనిచేసే పార్టీ తమదని అన్నా రు. కుటుంబపాలన, అవినీతి వంటివి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలని.. అందుకే ఎవరికి ఎవరు దోస్తులనేది తెలంగాణ సమాజానికి తెలిసిపోయిందని స్పష్టం చేశారు.

## రాజ్యాంగం ప్రకారమే ఉత్తర్వులు

మధ్యంతర అప్లికేషన్ (ఐఏ) దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీని వాస్‌రావు ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. బీఆర్ఎస్ నుంచి గెలిచిన 10 మంది ఎమ్మె ల్యేలు కాంగ్రెస్‌లో చేరారని, వారు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా నిషేధం విధించాలని కేఏ పాల్ కోరారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, మహిపాల్ రెడ్డి తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. స్పీకర్ అధికారాల్లో జోక్యం కోరుతూ వేసిన ఈ పిటిషన్ చెల్లదని, మధ్యంతర ఉత్తర్వులు కోరలేరని అన్నారు. పలువురి అనర్హత పిటిషన్లు స్పీకర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. వాదనలు విన్న ధర్మాసనం.. మధ్యంతర పిటిషన్‌ను కొట్టివేసింది.

వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక

శుక్రవారం, నవంబర్ 29, 2024



## మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా,ఘనంగా నివాళులు అర్పించిన టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి గారు.

రంగారెడ్డి జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్).

మహాత్మ జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్, హయత్ నగర్ లో ఉన్నటువంటి జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి.ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషిచేసిన మహనీయుడని, సామాజిక సంస్కర్త, మహిళ విద్యాభివృద్ధికి మార్గదర్శిగా నిలిచిన నిత్య స్ఫూర్తి దాత జ్యోతిబాపూలే అని కొనియాడారు.ఆ మహనీయుడి ఆశయాలను కొనసాగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,బిసి నాయకులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మనిషిని మహోన్నతుడుగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే అని చాటి చెప్పిన-మహాత్మ జ్యోతిబా పూలే

### స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

రామంతపూర్ స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాల లో ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన తో పాటు మహిలోదరణకు కృషి చేశాడు అన్నారు 1873 సెప్టెంబర్ 24న పూలే తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ స్టికర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడు అన్నగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు కులాల ప్రజలు కూడా చేరవచ్చు లగ్రేంజ్ లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు అతను అతని భార్య సావిత్రి భాయి పూలే భారత దేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. అతను మహిళలకు తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు. పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడు అని తెలిపారు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు విద్య యొక్క విశ్వకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా పూలనే అని విద్యార్థులకు తెలిపారు మనిషిని మహోన్నతుడుగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే అని చాటిచెప్పిన సామాజిక సంఘసంస్కర్త పూలే అని తెలిపారు



## పదవీ విరమణ ఉద్యోగ జీవితానికి మజిలీ

### మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 28 జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కుమ్మరి పల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సింగని రాందాస్ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ ఉద్యోగి జీవితంలో పదవీవిరమణ అనేది ఒక మజిలీ అని, నాలుగు దశాబ్దాల ఉద్యోగ జీవితాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని అందరి మన్ననలు పొందటం అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సారార్ కళాశాల ఉపన్యాసకులు డాక్టర్ పడాల తిరుపతి, పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షులు బోయినపెల్లి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి, పోపా మండల అధ్యక్షులు ఎలిగేటి రాజ కిషోర్, గుట్ట సత్యనారాయణ, కుంబాల శ్రీనివాస్ రెడ్డి, కన్నవేణి మల్లారెడ్డి, రాపర్తి నర్సయ్య, అంతడుపుల గంగారాజం, దొంతి సతీష్, లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ దొంతి నాగరాజు, మాజీ సర్పంచ్ స్వప్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ బొప్పారపు మానస, ఉపాధ్యాయులు బెజ్జంకి హరిక్రిష్ణ, కడకుంట్ల అభయ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ డంపింగ్ యార్డ్ వాయు కాలుష్య నివారణకు బయో మైనింగ్.... మున్సిపల్ కమిషనర్

మిర్యాలగూడ ,నవంబర్ 28 :- (వార్త మిర్రర్ )మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డులో ఉన్న చెత్తాను బయో మైనింగ్ పద్ధతి అవలంబించి వాయువు కాలుష్యం నివారణకు చర్యలు తీసుకోనున్నామని మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ వివరించారు. బయో మైనింగ్ పద్దతిని తెలియ జేసే టెక్నీషియన్స్ వచ్చి శిక్షణ ఇచ్చి వెళ్తారని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఆరున్నర ఎకరాలలో ఉన్న డంపింగ్ యార్డ్ సరిపోవడం లేదని మరో 20 ఎకరాలు కేటాయించాలని జిల్లా కలెక్టర్ కు ఈ రోజే లేఖ సమర్పించ నున్నట్టు కమిషనర్ ఎండీ. యూసుఫ్ తెలిపారు. 20 సంవత్సరాల క్రితం ఆరున్నర ఎకరాలలో పెరిగిందని ఇళ్లు పెరిగాయని రోజుకు 50 మెట్రిక్ టన్నుల చెత్తా చెదారం పట్టణం నుండి తరలిస్తున్నామని ఆయన తెలిపారు. పట్టణంలోని వైద్యులు వైద్య వ్యర్థాలను మున్సిపల్ చెత్తా రోడ్లపై, వాహనాలలో వేయవద్దని వారికి ప్రభుత్వ ఆదేశాల మేరకు బయో వేస్ట్ ను సేకరించే వాహనాల్లోనే వేయాలని కోరారు, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సామాజిక సంఘసంస్కర్త, కుల నిర్మూలన పోరాట యోధులు మహాత్మ జ్యోతిరావ్ పూలే

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) మహాత్మ జ్యోతిబా పూలే 134 వ వర్ధంతిని ఈరోజు హయత్ నగర్ లోని సావిత్రిబాయి. జ్యోతిరావు పూలేల జంట విగ్రహాల నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహ్మా కురుమ పాల్గొని జ్యోతిరావు పూలే విగ్రహాన్నికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం. జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి సామజిక విప్లవకారుడని అన్నారు. మహిళల విద్యకోసం, సమానత్వం కోసం, అంటరానితన నిర్ములన కోసం, మత మౌడ్యాన్ని పారద్రోలి చైతన్యం కలిగించి, దేశంలో స్త్రీలకొరకు పాఠశాలలు స్థాపించిన మొట్ట మొదటి వ్యక్తి పూలే అని కొనియాడారు.సమాజంలో దురాచారాలను రూపుమాపటానికి పూలే అహర్నిశలు కృషి చేశారని అన్నారు.మహారాష్ట్ర సతారా జిల్లా మాలి కులంలో జన్మించిన మహాత్మ జ్యోతిబా పూలే చిన్ననాటి నుండి సమాజంలో శూద్ర కులాలు ఎదుర్కొంటున్న సామాజిక వివక్షత, అణచివేతలను గ్రహించి విద్య ద్వారానే సమాజ చైతన్యం సాధ్యమవుతుందని తన భార్య సావిత్రిభాయి పూలే ద్వారా ఈ దేశంలోనే మొట్టమొదటి మహిళా పాఠశాల ప్రారంభించారని అన్నారు. మహిళలకు విద్యా బుద్ధులు నేర్పించడం ద్వారా స్త్రీ జనోద్ధారకుడుగా నిలిచారని పేర్కొన్నారు. సత్యశోధక సమాజం స్థాపించి కార్మిక చట్టాలు, మహిళా హక్కులు, మత దురాచారాలపై అనేక సాంఘిక, ప్రజా చైతన్య ఉద్యమాలు చేపట్టారని అన్నారు. గులాంగిరి పుస్తకాన్ని రచించి రాచరికపు విధానాలపై ప్రశ్నించిన ఆధునిక నవయుగ సామాజిక విప్లవోద్యమ పితామహుడు జ్యోతిబా పూలే అన్నారు. జ్యోతిబా పూలే ఆలోచన విధానాన్ని అనుసరించి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పూలేను తన గురువుగా స్వయం ప్రకటన చేసుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎర్ర రవీందర్ సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే జంట విగ్రహాల నిర్మాణ కమిటీ చైర్మన్. పిట్టల జంగయ్య ముదిరాజ్ హయత్ నగర్ ఎల్లమ్మ దేవాలయ కమిటీ కోశాధికారి. దోరోలా నాగభూషణం కురుమ తదితరులు పాల్గొన్నారు

# కన్నతల్లిని స్మశానంలో వదిలేసిన కసాయి కొడుకులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 28



మనకు నిత్యజీవితంలో కొన్ని దృశ్యాలు కదలిస్తూ ఉంటాయి. కొందరు వృద్ధులైన తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపిస్తుంటే కొందరు మాత్రం కనీస కనికరం కూడా చూపడంలేదు. దానికి ఈ ఘటనే సాక్ష్యం అని చెప్పవచ్చు.తల్లిదండ్రులకు అండగా నిలవాల్సిన కొడుకులు తల్లిని భారంగా భావిస్తున్నారు. కొందరు వృద్ధులైన తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపిస్తుంటే కొందరు మాత్రం కనీస కనికరం కూడా చూపడంలేదు. అనాధలుగా రోడ్లపైన వదిలేస్తున్నారు. తాజాగా వృద్ధాప్యంలో ఉన్న కన్న తల్లిని 8 రోజుల క్రితం కొందరు కసాయి కొడుకులు స్మశానంలో వదిలేశారు. జగిత్యాల జిల్లా మోతే గ్రామానికి చెందిన రాజవ్వకు నలుగురు కొడుకులు వారిని పెంచి పెద్ద చేసి పెళ్లిళ్లు చేసింది. వృద్ధాప్యంలో తల్లిని కంటికి రెప్పలా చూసుకోవాల్సిన నలుగురు కొడుకులకు భారంగా మారింది తల్లి రాజవ్వ.. దీంతో రాజవ్వని ఎలాగైనా వదిలించుకోవాలనుకొని కొడుకులు స్మశానంలో వదిలేశారు.గత ఎనిమిది రోజులుగా మోతె స్మశానవాటికలోనే వృద్ధురాలు రాజవ్వ కాలం వెల్లదీస్తోంది. తన నాలుగురు కొడుకులలో ఎవరి దగ్గరనూ ఆశ్రయం పొందలేక, చివరకు స్మశానంలో చివరి మజిలీ జీవితాన్ని వెల్లదీస్తోంది. ఆమె కుమారుడు, పెన్షన్ డబ్బుల కోసం తల్లిని దారుణంగా కొట్టి ఆమెను అచేతన స్థితిలో విడిచిపెటట్టడం విస్మయానికి గురిచేసింది. విరిగిన కాలుతో తన పనులు చేసుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటూ మంచానికి పరిమితమైంది. నలుగురు కొడుకులని కని, పెంచి అచేతనంలో ఉన్న తనను కనీసం మనిషిగా చూడడం లేదని ఆ తల్లి రాజవ్వ రోదిస్తుంది. ఈ పరిస్థితిలో రాజవ్వను వదిలి వెళ్ళిపోయిన కొడుకులపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్మశాన వాటికకి చేరుకున్న సంక్షేమశాఖ అధికారులు రాజవ్వ ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారం రోజులుగా స్మశాన వాటికలో బక్కచిక్కుకుపోయి ఉండడంతో కాస్త కోలుకున్న తర్వాత రాజవ్వ దగ్గర ఈ ఘటనపై పూర్తి వివరాలు సేకరించి వయోవృద్ధుల చట్టం ప్రకారం ఈ ఘటనపై అవసరమైన చర్యలు తీసుకుంటామని సంక్షేమశాఖ అధికారి నరేష్ తెలిపారు. ఈ క్రమంలో దుష్ట కుమారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

## మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

**నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మెగా జాబ్ మేళ.**

**50 కంపెనీల సహాయంతో ఐటీ, నాన్ ఐటీ ,బ్యాంకింగ్, ఫార్మసీ,మొదలు రంగాలలో 2000 పైగా ఉద్యోగ అవకాశాలు**




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 28ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీ రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాల్ని కల్పించేందుకు డిసెంబర్ 11వ తేదీన ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో మెగా జాబ్ మేలను జిల్లా పోలీసుల ఆద్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ యొక్క జాబ్ మేళా కు సంబంధించిన పోస్టర్ ను జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో ఎస్పీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... నిరుద్యోగ యువతీ యువకులను ప్రోత్సహించాలని ఉద్దేశంతోనే పోలీస్ శాఖ వారి ఆద్వర్యంలో నిర్వహించడం జరుగుతుందిని ఏ దులో 50 వరకు ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలు రానున్న ఈ జాబ్ మేళా ద్వారా సుమారు 2000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. ప్రముఖ కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఇంటర్వ్యూల అనంతరం నియామక పత్రాలు అందజేస్తారని ఉత్సాహవంతులైన యువతీ, యువకులు ఈ యొక్క జాబ్ మరియు వీసా మేళా ను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన యువతీ యువకులు పూర్తి వివరాలను క్యూ ఆర్ కోడ్ ద్వారా స్వయంగా సమర్పించి పేరు నమోదు చేసుకోవాలని సూచారు. ఏమైనా సందేహాలు ఉంటే సంబధిత పోలీస్ స్టేషన్ లో సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎస్పీ సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, డిఎస్పిలు రవీంద్ర కుమార్, రఘు చందర్, రాములు, ఆర్ ఐ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల

**జి సి డి ఓ నూ సస్పెండ్ చేయాలి**

**ఎస్ఎఫ్ఐ డిమాండ్**




మిర్యాలగూడ, నవంబర్ 28 :- (వార్త మిర్రర్) భారత విద్యార్థి ఫెడరేషన్ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గౌడ్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వేములపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఇంటర్ విద్యార్థి గర్భందాల్చిన ఘటన పై సమగ్ర విచారణ జరిపించాలని అన్నారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల అడ్మినిస్ట్రేషన్ దారి తప్పిందని అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఒక్కొక్క పాఠశాలలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల జిల్లా అధికారి జిసిడిఓ ఎలాంటి ఘటనలు జరిగిన పై అధికారుల దృష్టికి తీసుకెళ్లకుండా కప్పి పెట్టడం వెనుక ఉన్న మతలబు ఏమిటి అని అన్నారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రతి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఏదో ఒక సమస్యతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతుంటే తనకి ఏమీ పట్టినట్టు వ్యవహరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న %+జణూ%ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వేములపల్లి మండల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఇంటర్ విద్యార్థి డీలవరి అయిన ఘటనను కనీసం పై అధికారుల దృష్టికి తీసుకెళ్లకుండా కప్పిపుచ్చిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల %ూూ% ను మరియు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల జిల్లా అధికారి జిసిడిఓ ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.కుక్కడం లో వున్నా వేములపల్లి మండల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో ఇంటర్ విద్యార్థి గర్భందాల్చిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.గత 5 నెలలు గా పాఠశాల లో వుంటే విద్యార్థి స్థితి గతులు చూడకుండా వున్నా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఏఎన్ఎం ఎస్ ఓ ఈ ఘటన ను బట్టి చూస్తే కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థుల పర్యావేక్షణ కుంటుపడినట్లు అర్దం అవుతుందని అన్నారు.ఈ ఘటన ను జిల్లా కలెక్టర్ సుమోటోగా తీసుకుని సమగ్ర విచారణ జరిపి తక్షణమే జి సి డి ఓ, ఎస్ ఓ , ఏఎన్ఎం లను సస్పెండ్ చేయాలని అన్నారు.లేనిపక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్ల గొండ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న ఎస్ఎఫ్ఐ నాయకులు స్వామి వెంకటేశ్వర్లు కళ్యాణి కవిత కావ్య ప్రసన్న నగపుష్ప మౌనిక రేష్మ తదితరులు పాల్గొన్నారు



## ప్రధానోపాధ్యాయునికి ఘనంగా వీడ్కోలు సన్మానం:

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 28

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కుమ్మరిపల్లి గ్రామ ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేసి పదవి విరమణ చేస్తున్న సింగని రామదాస్ ని శ్రీ నేతాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దొంతిమదు, సూర జగన్, పంచతి బాలరాజు, రాజేందర్, వేణు గోపాల్, రాజశేఖర్, గుమ్మడి సంతోష్, వి డి సి చైర్మన్ బొంగు రాజు, మాజీ ఎంపిటిసిలు దొంతి నాగరాజు, ఉడుత రవి లు పాల్గొన్నారు.



## సైలట్ మార్షల్ ఆర్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రాయికల్ విద్యార్థులు అభినందించిన కలెక్టర్ సత్యప్రసాద్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 28

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థులు ఈ నెల 16,17,18 తేదీలలో జమ్మూ అండ్ కాశ్మీర్ లో జరిగిన నేషనల్ లెవెల్ పెన్కాక్ సైలట్ మార్షల్ ఆర్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. విద్యార్థులు వేణుగోపాలరావు కుమారుడు జె.రుద్వేద్ రాయికల్, రాజు కుమారుడు పి కృష్ణమైతాపూర్ సిల్వర్ మెడల్ మరియు బి సతీష్ కుమారుడు రుత్విక్ రాయికల్ బ్రౌన్ మెడల్ సాధించారు. వీరిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సత్యప్రసాద్ అభినందించారు. వీరితో పాటు ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రావు, కరాటే మాస్టర్లు కనుక ప్రభాకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

## జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

వార్త మిర్రర్ మల్లాపూర్ నవంబర్ 28 :

మల్లాపూర్ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. తరగతి గదులను, వంటశాలను, స్టోర్ రూంను తనిఖీ చేశారు. ఫుడ్ ప్రొవిజన్స్ ని పరిశీలించారు. నాణ్యమైన భోజనం, పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం గురించి తగు సలహాలు సూచనలు సూచించారు .భోజనం రోజూ వారి మెను ప్రకారం అందించాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం మెయిన్ గేట్ కోసం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ల గా కలెక్టర్ వెంటనే కావలిసిన ఎస్టిమేషన్ సిద్ధం చేయాలని ఆర్డిఓ కు ఆదేశించారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, టాయిలెట్లను శానిటేషన్ చేయించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, పాఠశాల నిర్వహణలో కాని , భోజన ఏర్పాట్లలో కాని ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే ముత్యంపెట్,కుస్తాపూర్ గ్రామలలో గురువారం పాక్స్,ఐకేపీ సెంటర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ ఇప్పటి వరకు ధాన్యం ఎంత వరకు కొనుగోలు చేశారు ఇంకా ఎంతవరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను వివరాలు అడిగి



తెలుసుకున్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని. తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అలాగే సన్నం రకం ధాన్యాన్ని కి ప్రభుత్వం ఇస్తున్న 500 బోనస్ ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతాలో బోనస్ ని జమ చేయాలని. అలాగే మిగతా రైతులకు ప్రభుత్వ సెంటర్ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు .ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ వేగవంతంగా రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాస్, డిఆర్డిఓ రఘు వరుణ్, డిఇఓ రామ్, ఎమ్మార్వో వీర్ సింగ్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తేవాలి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 28చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పూర్తి చేసి కూరగాయల, వీధి వ్యాపారులకు అందుబాటులోకి తేవాలని అన్నారు.ఇరువైపున ఉన్న వందలాది చిరు వ్యాపారుల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైనది కూరగాయ వ్యాపారులకు ఏ విధంగా స్థలం కేటాయించనారో చిరు వ్యాపారులకు ఆ స్థలాన్ని కేటాయించాలిని లేనిచో వందలాది కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఏర్పడుతుంది. ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం వలన చిరు వ్యాపారాలు కోల్పోయే పరిస్థితి ఉంది అన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులు దూడల బిక్షం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో అటకెక్కింది. సంవత్సరం నుండి ఎలాంటి నిధులు తేలేక చౌటుప్పల్ లోని అధికార పార్టీ నాయకులు అలసత్వం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం వల్ల చౌటుప్పల అభివృద్ధి 10 పది సంవత్సరాలు వెనుకబడిపోయినది సంవత్సర కాలంగా రేవంత్ ప్రభుత్వం చౌటుప్పల్ కు నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలం అయింది.ఈ కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,చినుకుని మల్లేష్ యాదవ్, పోలోజు శ్రీధర్ బాబు,దాసోజు బిక్షమాచారి,కట్ట కృష్ణ,ఉడుగు యాదయ్య గౌడ్, ఊడుగు వెంకటేశం గౌడ్,కాసుల వెంకటేశం గౌడ్, పబ్బు వంశీ గౌడ్,ఉష్కాగుల నాగరాజు గౌడ్, ఎల్లంకి



పాండు గౌడ్, మారగొని గణేష్,కానుగు శేఖర్,ఓరగంటి భాను ప్రకాష్,కొండూరు దుర్గయ్య, గోశిక నరహరి,బాతరాజు లింగస్వామి, చిరు వ్యాపారులు బోదుల యాదగిరి,నూనె నర్సమ్మ,శ్యామల రాజేశ్వరి,మాస సుధాకర్,పాలకూరల అండాలు,పందారపు పుష్పమ్మ,ఎడ్ల మంజుల, బోయ పాపమ్మ,మామిళ్ళ యాదయ్య,కే వినయ్ కుమార్,బోయ అందాలు,కే నరసింహ,తదితరులు పాల్గొన్నారు..



## వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతు పండగ

వార్త మిర్రర్ మల్లాపూర్ నవంబర్ 28 :


మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతు పండగ కార్యక్రమం మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడపుల పుష్పలత - నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతు రుణమాఫీ చేసిందని అలాగే ఈసారి ధాన్యం కొనుగోలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా జరిగిందని తేమశాతం వచ్చిన వెంటనే వడ్లు కాంటా చేసి మిల్లులకు పంపించడం జరిగింది. మిల్లులకు పంపిన రెండు రోజులకే డబ్బులు ఖాతాలో పడ్డాయి. సన్న వడ్ల వాళ్లకి మరో రెండు రోజుల్లో బోనస్ డబ్బులు కూడా పడ్డాయి అని తెలిపారు రైతులందరూ సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ నారాయణ రెడ్డి , పుంద్ర శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు





## రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలి

మిర్యాలగూడ నవంబర్ 28:-( వార్త మిర్రర్) రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని నల్లగొండ జిల్లా వ్యవసాయ అధికారి పి.శ్రవణ్ కుమార్ హెచ్చరించారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని, రైతులకు విత్తనాలు కొన్న రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు లేనియెడల శాఖపర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరిపడ విత్తనాలు మండలంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇందులో భాగంగా మిర్యాలగూడ మండలంలోని ఉట్లపల్లి గ్రామంలో వరి నారు ను సందర్శించి నారుమడి యాజమాన్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ప్రస్తుతం చలి తీవ్రత అధికంగా ఉండటం వలన నారుమడులలో పోషక లోపాలు కనిపించి అగ్గితెగులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని రైతులు రాత్రిపూట నీరు తీసివేసి పగలు పూట నీరు పెట్టుకోవాలని సూచించారు నారుమడి యాజమాన్యంలో మొదటి దశగా చిలేటెడ్ జింకు12శాతం ఇడిటిఎ, 10గ్రాములు ఐసోప్రో తయోలిన్ 50 మాల్ మందును, క్లోరో 50 ఈసీ 10 గ్రాములు ఎకరా నారుమడికి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఎకరం నారుమడికి ఒక కేజీ కార్బో ఫిరాన్ గుళికలు నారు పీకే వారం రోజుల ముందు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏ దేవ సింగ్ నాయక్, మండల వ్యవసాయ అధికారి డి.సైదా నాయక్, ఏఈఓ గోపి, ఊట్లపల్లి గ్రామ రైతులు చందర్ రావు, రవి, పాల్గొన్నారు



## మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ నవంబర్ 28:-( వార్త మిర్రర్) మహాత్మా జ్యోతిరావు పూలే134వ వర్ధంతి సందర్భంగా గురువారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులతో కలసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ సమాజంలో కుల వివక్ష అంటరానితనం పై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మన మహాత్మా జ్యోతి రావు పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం చారా సంతోషంగా ఉందని అన్నారు. పూలే కలలు కన్న సమాజం నిర్మాణం కోసం మన కాంగ్రెస్ పార్టీ, మన నాయకులు రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు కుల గణన నిర్వహిస్తున్నారన్నారు.అంతే కాదు జ్యోతిరావు పూలే వారి సతీమణి సావిత్రి బాయ్ పూలే మహిళా అభ్యున్నతి కోసం వారికి విద్యను అందించారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కూడా మన రాష్ట్రంలో మహిళల అభ్యున్నతికి పెద్ద పీట వేస్తుందని ఆయన అన్నారు.పూలే ఆశయ సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలని అన్నారు. డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, జిల్లా కిసాన్ సెల్లు అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు మాజీ ఎంపిటిసి బెజ్జం సాయి, గుంజ శ్రీను జనార్దన్ నాయక్, సిద్దునాయక్, బక్కయ్య, అదే విధంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొలగని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలసి వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.



## ఫోర్త్ సిటీ రైతులతో కిచ్చెన్న భేటీ

## భూములకు పరిహారం సముచితంగా ఇస్తాం

### అన్నదాతలతో కలిసి సహపంక్తి భోజనం చేసిన కెఎల్ఆర్ .

తుక్కుగూడ ప్రతినిధి వార్త మిర్రర్ నవంబర్ 28 : కందుకూరు మండల రైతులతో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. తుక్కుగూడ కార్యాలయంలో వారితో కలిసి మాటమంతీ %-% సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలపై మండిపడ్డారు. 300 ఫీట్ల రోడ్డు ద్వారా ఈ ప్రాంతంలో భూముల ధరలు పదిరెట్లు పెరిగి అన్నదాతలకు లాభం అవుతుందన్నారు. మెట్రో, వాటర్ లైన్లు కూడా పెద్దరోడ్డు ద్వారానే వేస్తామన్నారు కెఎల్ఆర్ .పరిహారం ఇచ్చే విషయంలో సీఎం రేవంత్ రెడ్డి కొత్త చట్టం, ల్యాండ్ పూలింగ్ ద్వారా సముచిత న్యాయం చేస్తారని కిచ్చెన్న భరోసా ఇచ్చారు. ఫోర్త్ సిటీ, గ్రీన్ ఫార్మా, హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ హబ్, స్కిల్ యూనివర్సిటీ ద్వారా కొత్త పట్టణంలో అంతర్జాతీయ సదుపాయాలు ఏర్పాటు చేస్తామని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. రైతులు ఎవరూ అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి నవంబర్ 28 :

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని గోవిందారం, పరిసర గ్రామాలకు సంబంధించిన 8 మంది లబ్ధిదారులకు సుమారు మూడు లక్షల 50 వేల రూపాయలు కేంద్ర మంత్రి బండి సంజయ్ యొక్క సహకారంతో మంజూరైన చెక్కులను గోవిందారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ కారండ్ల మధుకర్ గురువారం రోజున చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న మాకు సహాయం అందించిన ముఖ్యమంత్రికి, కేంద్రమంత్రికి, గ్రామ తాజా మాజీ సర్పంచ్ మధుకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి దశరథం, రాగిటి గంగాధర్,బండపల్లి గణేష్,మల్యాల భూమలింగం, తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

### - రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యులు..బాలాజీ సింగ్

కల్వకుర్తి నవంబర్ వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి పట్టణం ఇందిరానగర్ కాలనీకి చెందిన ఆటో శేఖర్ ఇటీవలే మరణించడం జరిగింది. తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోవడం చాలా బాధాకరమని బాలాజీ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బాలు నాయక్, శేఖర్, సైదులు, సత్యం,నాని యాదవ్,ఇందిరా నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బడుగుల పితామహుడు సామాజిక సంఘసంస్కర్త, మహాత్మ జ్యోతిబా పూలే

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్



మహాత్మ జ్యోతిబా పూలే 134 వ వర్ధంతి ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి సామజిక విప్లవకారుడని అన్నారు. మహిళల విద్యకోసం, సమానత్వం కోసం, అంటరానితన నిర్మూలన కోసం, మత మౌఢ్యాన్ని పారద్రోలి చైతన్యం కలిగించి, దేశంలో స్త్రీలకొరకు పాఠశాలలు స్థాపించిన మొట్ట మొదటి వ్యక్తి పూలే అని కొనియాడారు.సమాజంలో దురాచారాలను రూపుమాపటానికి పూలే అహర్నిశలు కృషి చేశారని అన్నారు.మహారాష్ట్ర సతారా జిల్లా మాలి కులంలో జన్మించిన మహాత్మ జ్యోతిబా పూలే చిన్ననాటి నుండి సమాజంలో శూద్ర కులాలు ఎదుర్కొంటున్న సామాజిక వివక్షత, అణచివేతలను గ్రహించి విద్య ద్వారానే సమాజ చైతన్యం సాధ్యమవుతుందని తన భార్య సావిత్రిభాయి పూలే ద్వారా ఈ దేశంలోనే మొట్టమొదటి మహిళా పాఠశాల ప్రారంభించారని అన్నారు. మహిళలకు విద్యా బుద్ధులు నేర్పించడం ద్వారా స్త్రీ జనోద్ధారకుడుగా నిలిచారని పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్

## మా ప్రాంతంలో డంపింగ్ యార్డును వెంటనే తరలించాలి





మిర్యాలగూడ నవంబర్ 28:- (వార్త మిర్రర్ ప్రతినిధి) మిర్యాలగూడ పట్టణం రాంనగర్ బంధం, మండలం లోని గూడూరు శివారులో ఉన్న డంపింగ్ యార్డు ఈ ప్రాంతంలో వద్దంటే వద్దు ప్రజలు అంటున్నారు. ఈ డంపింగ్ యార్డ్ కాలుష్యంతో చుట్టూ పక్కల ఉన్న ప్రజలు తీవ్ర అస్వస్థతకు, అనారోగ్యానికి గురవుతున్నారని అనేకసార్లు ఆందోళన చేసిన ప్రజలు, ఈ నెల26న డంపింగ్ యార్డు ముందు ప్రజలు ఆందోళన చేశారు. వ్యర్థాలను డంపింగ్ యార్డులో కాలుస్తున్నారని, దుర్వాసన దీంతో వాయు కాలుశ్యాన్ని భరించలేక పోతున్నామని నాగరాజు, శ్రీనివాస్ తదితరులు ఆరోపించారు. కాలుష్యం, దుర్వాసనతో కొత్త కొత్త రోగాలు వస్తున్నాయని వారు అన్నారు. ప్రారంభంలో చెత్తా చెదారం కొద్దిగా కొద్దిగా వచ్చేదని నేడు రోజూ టన్నుల కొద్దీ వస్తున్నదని వారు అన్నారు. యార్డు తరలించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని తెలిపారు.



## బీఆర్ఎస్ పాలనలో ప్రజా సమస్యలు పట్టించుకోని పాలకులు.:కె ఎల్ ఆర్

### ప్రభుత్వ ఉద్యోగిగా చూపి నిరుపేదకు పెన్షన్ ఆపిన అధికారులు.

కందుకూరు ప్రతినిధి వార్త మిర్రర్ నవంబర్ 28 : గత బీఆర్ఎస్ హయాంలో భూ సమస్యలే కాకుండా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో దశాబ్దకాలం విఫలమయ్యారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జెన్నాయిగూడ రైతు సమస్యలపై రచ్చబండ నిర్వహించిన కె ఎల్ ఆర్ కు ఓ నిరుపేద తన గోడు వెళ్లబోసుకున్నాడు. గాడగుట్టి సత్యనారాయణ అనే రైతు పేరు ప్రభుత్వ ఉద్యోగిగా నమోదు అయింది. దీంతో పెన్షన్ నిలిచిపోయింది. గత పాలకులు, అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదని వాపోయారు.దీంతో స్పందించిన లక్ష్మారెడ్డి... వెంటనే అధికారులతో మాట్లాడి పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ రికార్డుల్లో నమోదైన స్థానంలో ఫించన్ లబ్ధిదారుడిగా పేరు నమోదు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు.



## అయ్యప్ప దీక్ష మాలధారణ స్వాముల నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 28శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించిన కాటం రాజుగౌడ్ - మౌనిక ,కాసులశివ - నిశాంతి ,పబ్బు వినోద్ కుమార్ - పూజిత దంపతులు అన్నప్రసాదం నిర్వహించడం జరిగింది.వారికి కుటుంబానికి అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలి అని అయ్యప్ప స్వామిని స్వాములు మనసారా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో తొర్రునూరి నరసింహ గౌడ్,చెరకు అశోక్ గౌడ్,చెవగొని మహేష్ గౌడ్,ఐతగొని శ్రీను గౌడ్,సొడోజు మల్లేష్ చారి,కళ్లెం నాగరాజు గౌడ్,బత్తుల మల్లేష్ గౌడ్,పోల్దాస్ రాజు,మారగొని గణేష్ గౌడ్,చెరకు రాము గౌడ్, ఉష్కగుల శ్రీశైలం గౌడ్, పబ్బు శ్రీకాంత్ గౌడ్,మలిగె రవి, మేకల అనిల్, దేశగొని రాజు, మీసాల శ్రీకాంత్, జగన్,చెరకు రాకేష్ గౌడ్,ఉప్పునూతల నర్సింహ, మార్గం శేఖర్, ఆప్పిడి శేకర్ రెడ్డి,శివ,ఆందోజు సన్నిత్ చారి, చెవగోని శ్రవణ్, సురేష్, శ్రీకాంత్, గుండు రాజు,గంట నరేందర్ సాగర్,ఉష్కాగుల బోసు భాను, తదితరులు పాల్గొన్నారు



## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 28

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిగూడెం ఒకటో వార్డులో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు మున్సిపల్ అధ్యక్షుడు సుంకరి జంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.తనంతరం మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి గాని కార్యకర్తల నుంచి గాని విశేష స్పందన వస్తుందని అన్నారు. అలాగే స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు చేసినటువంటి అభివృద్ధి పనులు వాటిని చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకువెళ్తున్నారు. తెలంగాణ వచ్చే పది సంవత్సరాలు గడిచిన గాని ఇంకా తెలుగుదేశం పార్టీ చేసినటువంటి అభివృద్ధి కనబడుతుంది. అత్యంత ఉత్సాహంతో సభ్యత్వ నమోదులో కార్యకర్తలు పాల్గొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్, మండల ఉపాధ్యక్షుడు నల్ల పర్వతాలు యాదవ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలివేరు రాజు, మండల ప్రచార కార్యదర్శి గోగినేని కృష్ణ తేజ, తెలుగు యువత అధ్యక్షులు బోదుల గణేష్, సాయికిరణ్, బబ్లు, సీనియర్ కార్యకర్తలు నల్ల మల్లయ్య తూర్పునూరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## యాదాద్రి సగర అన్నదాన సత్ర నిర్మాణ పనులు పున: ప్రారంభం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

యాదాద్రి భగీరథ సగర ఉప్పర అన్నదాన సత్ర నిర్మాణ పనులు గురువారం పున: ప్రారంభమయ్యాయి. గత కొంతకాలంగా నిలిచిపోయిన పనులను పునరుద్ధరిస్తూ గురువారం పనులను ప్రారంభించారు. తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సత్ర సంఘం అధ్యక్షులు కె.పి రాములు సగర, గౌరవాధ్యక్షులు బంగారు నరసింహ సగర, ప్రధాన కార్యదర్శి మాదంశెట్టి కృష్ణ సగర, కోశాధికారి మోడల రవి సగర, రాష్ట్ర సంఘం గౌరవ సలహాదారు కెపి రామ్ సగర, సత్ర సంఘం ఉపాధ్యక్షులు వేముల వెంకటయ్య సగర, బూరుగుపల్లి నరసింహ సగర, కార్యనిర్వాహక కార్యదర్శి అర్జునయ్య సగర, గ్రేటర్ సగర యువజన సంఘం అధ్యక్షులు సీతారాం సగర తదితరులు ఉన్నారు.



## మోత్కూరులో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సమితి ఘన నివాళి

వార్త మిర్రర్ మోత్కూర్ నవంబర్ 28

మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం నాడు మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే 134వ, వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ బహుజనుల కోసం నిరంతరం కృషి పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, నాయకులు లోడే రాజు, అర్ధ ప్రతాప్ రెడ్డి, బోడబాబూరావు, చిప్పలపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ఆర్టిసి డిపోలో కార్తీక మాసం వనభోజనాలు

దేవరకొండ నవంబర్ 28 వార్తా మిర్రర్ దేవరకొండ ఆర్టీసీ డిపోలో గురువారం నాడు ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు కార్తీక మాసం వనభోజనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ ఆర్ఎం శివశంకర్ దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిపో ఉద్యోగులకు కార్మికులకు వనభోజనాల అనంతరం డిపోలో ఆటల పోటీలను నిర్వహించారు. అనంతరం ఈ ఆటల ఫోటోలో గెలుపొందిన వారికి ముఖ్య అతిథి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తిక మాసంలో వన భోజనాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. వనభోజనాలను నిర్వహించడం ద్వారా సంస్థ ఉద్యోగుల ఐక్యతకు ఈ వనభోజనాలను నిదర్శనమని కులమత భేదాలతో అందరూ కలిసి కట్టుగా పాల్గొనడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.మహాలక్ష్మి స్కీము విజయవంతంగా కొనసాగడంలో కార్మికుల పాత్ర ఎంత ఉందని ఆయన వారిని ప్రశంసించారు. దసరా దీపావళి పండుగ సందర్భంగా మంచి ఫలితాలతో దేవరకొండ డిపోను ప్రథమ స్థానంలో నిలపడానికి ఉద్యోగులు కార్మికులు పనిచేశారని వారి కృషితోనే మొదటి స్థానంలో నిలవడం సంతోషందగ్గ విషయమని అన్నారు. రాబోవు రోజులలో ఇదే స్ఫూర్తితో అందరూ ముందుకు సాగాలని వారు తెలియజేశారు. అనంతరం డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు మాట్లాడుతూ దేవరకొండ డిపో కార్మికుల ఉద్యోగుల కృషి ఎంతో ఉందని స్నేహపూర్వక వాతావరణం లో ఇలాంటి వనభోజనా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషించదగ్గ



విషయమని ఆయన అన్నారు. ఈ వనభోజనాల కార్యక్రమాలు శుక్రవారం నాడు కూడా యధావిదంగా నిర్వహిస్తామని వారు తెలియజేశారు. అదేవిధంగా సమిష్టి కృషితో మంచి ఫలితాలు సాధించవచ్చు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు దేవరకొండ సీఐ నరసింహులు, ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎం ఎఫ్ కృష్ణయ్య, వెల్ఫేర్ బోర్డు మెంబర్లు సమద్ పాపారాజు ఉద్యోగులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థి దశ నుంచి ట్రాఫిక్ పై అవగాహన పెంపొందించు కోవాలి ఆకట్టుకున్న విద్యార్థుల రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ

ఎల్బీనగర్ 28,నవంబర్విద్యార్థులు చిన్ననాటి నుంచి ట్రాఫిక్ పై అవగాహన పెంపొందించుకోవాలని పాణినీయా మహా విద్యాలయ ప్రిన్సిపల్ ఉషారాణి సూచించారు. వివి నగర్ పానీనియా మహావిద్యాలయ పాఠశాల ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది విద్యార్థులు రోడ్డు భద్రత కోసం చేపట్టాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ప్లే కార్డులు చేత భూని చైతన్యపురి, కమలానగర్, వివి నగర్ కాలనీలలోర్యాలీ చేపట్టారు. హెల్మెట్ ధరించకుండా సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వలన వచ్చే అనర్థాలను వివరిస్తూ ఆలోచించేలా ఉన్నాయి. అదే విధంగా ఆటోలలో ఓవర్ లోడింగ్,అతివేగం మూలంగా జరిగే రోడ్డు ప్రమాదాలను వివరించేలా విద్యార్థులు గీసిన చిత్రాలు ఎంత గానో ఆకట్టు కున్నాయి. విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది ట్రాఫిక్ పోలీసులుఈ అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన తేజస్విని మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించిన తేజస్వినికి పలువురి అభినందనలు



కొండ మల్లేపల్లి నవంబర్ 28 వార్త మిర్రర్

కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన నూతనగంటి ఈశ్వర్-మంగ దంపతుల కుమార్తె నూతనగంటి తేజస్విని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో విడుదలైన జూనియర్ సివిల్ జడ్జి ఫలితాలలో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. తేజస్విని ఎల్.ఎల్.బి అనంతరం జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడంతో తల్లిదండ్రులతో పాటు పలువురు అభినందనలు తెలిపారు. ఈశ్వర్ దంపతులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె, కుమారుడు నూతన గంటి కిరణ్ బీటెక్ పూర్తి చేసి ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. గురువారం విడుదలైన ఆంధ్రప్రదేశ్ జూనియర్ సివిల్ జడ్జి ఫలితాలలో తేజస్విని ఎంపికైనట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. తేజస్విని పదవ తరగతి వరకు కొండమల్లేపల్లి పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో విద్యనభ్యసించారు. నల్గొండలోని గీతాంజలి కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేయాగా, హైదరాబాదులోని నిజాం కాలేజ్ లో డిగ్రీ పూర్తి చేశారు. ఢిల్లీలోని ఢిల్లీ లా కాలేజీలో ఎల్.ఎల్.బి పూర్తి చేశారు. మొదటి ప్రయత్నంలోనే ఆంధ్రప్రదేశ్ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడంతో కుటుంబ సభ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాగా తేజస్విని తండ్రి నూతనగంటి ఈశ్వర్ కొండమల్లేపల్లి పట్టణంలోని చౌరస్తా లో నూతన్ ఫ్యాన్సీ బుక్ స్టాల్ ను నిర్వహిస్తున్నారు.జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైనందున పాఠశాల పూర్వ విద్యార్థిని తేజస్వినికి శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ కట్టా వెంకటరెడ్డి, ప్రిన్సిపల్ దామోదర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు బంధుమిత్రులు, వివిధ పార్టీల నాయకులు, పలువురు అభినందనలు తెలియజేశారు.



## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

### విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

చింతపల్లి నవంబర్ 28 వార్త మిర్రర్ :


చింతపల్లి మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయ బాలికల పాఠశాలను అకస్మితకంగా తనిఖీ చేసిన దేవరకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్నం భోజన నాణ్యత గురించి సిబ్బందిని అడిగి తెలుసుకొని పాఠశాలలోని మౌలిక సదుపాయాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని,విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని విద్యార్థులతో కలిసి విందులో పాల్గొనడం జరిగింది.సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం గురుకులకు అధిక ప్రాధాన్యిస్తుందని తెలిపారు.సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం కోసం డైట్ ఛార్జీలు, వ్యక్తిగత పరిశుభ్రత కోసం కాస్మెటిక్ ఛార్జీలను 40శాతం మేర ప్రభుత్వం పెంచింది అన్నారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజి ఎంపీపీ భవాని పవన్ కుమార్, రవి నాయక్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, కోశాధికారి కొండల్ యాదవ్,మాజీ జడ్పీటీసీ జంగిడి నర్సింహా యాదవ్,హరి నాయక్,మాస భాస్కర్, యాంగిరేకుల గోవర్ధన్, వైస్ ఎంపీపీ యాది గౌడ్, దొంతం వెంకట్ నర్సింహా రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్,ముచ్చర్ల యాదగిరి, రవీందర్ గౌడ్,ఆంధ్ర రాజేష్ ,మాజి ఎంపీటీసీ సదానందం,గోవింద్ రవి, ఓరుగంటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

చింతపల్లి నవంబర్ 28 వార్త మిర్రర్ ::

ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా గురువారం నాడు చింతపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి %ు% షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, 93మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ కళ్యాణ లక్ష్మి%అ%లబ్ధిదారులకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం తప్పకుండా ఇస్తామని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారుగత ప్రభుత్వం పెద్దలు 7. 19 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేశారు అన్నారు.వాటిని తీర్చుకుంటూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజి ఎంపీపీ భవాని పవన్ కుమార్, రవి నాయక్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, కోశాధికారి కొండల్ యాదవ్,మాజీ జడ్పీటీసీ జంగిడి నర్సింహా యాదవ్,హరి నాయక్,మాస భాస్కర్, యాంగిరేకుల గోవర్ధన్, వైస్ ఎంపీపీ యాది గౌడ్, దొంతం వెంకట్ నర్సింహా రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్,ముచ్చర్ల యాదగిరి,మాజి ఎంపీటీసీలు సదానందం, కాసారపు శ్రీనివాస్, ఎలినినేటి నర్సింహా,గోవింద్ రవి, ఓరుగంటి యాదయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు రియజ్,తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.



## దీక్ష దివస్ కార్యక్రమానికి భారీ ఎత్తున ఏర్పాట్లు ....గ్రేటర్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఆలకుంట హరి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 28 ....తార్నాక డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం గ్రేటర్ హైదరాబాద్ యూత్ ప్రెసిడెంట్ అలకుంట హరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలకుంట హరి మాట్లాడుతూ దీక్ష దివస్ కార్యక్రమాలు విజయవంతం చేయాల్సిందిగా కోరారు.స్థానిక ఎమ్మెల్యే పద్మారావు ఆదేశాల మేరకు గురువారం తార్నాక లోని పింక్ పెరల్స్ ఫంక్షన్ హాల్లో నిర్వహించామని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని శుక్రవారం తార్నాక డివిజన్ నుంచి 300 బైక్ లతో తార్నాక చౌరస్తా నుంచి ర్యాలీ ప్రారంభం అవుతుందన్నారు.అక్కడి నుండి చిలకలగూడలోని మున్సిపల్ గ్రౌండ్లో స్థానిక ఎమ్మెల్యే పద్మారావు తో కలిసి అక్కడి నుండి తెలంగాణ భవన్ బయలుదేరాల్సిందిగా కార్యకర్తల ఉద్దేశించి ఆలకుంట హరి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ సంబంధించి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అదే విధంగా యువజన నాయకులు మహిళా నాయకులు మైనార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి

దేవరకొండ నవంబర్ 28 వార్త మిర్రర్ ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో గురువారం నాడు పట్టణంలోని డివిజన్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతిని నిర్వహించారు. ఈ మేరకు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే సామాజిక తత్వవేత్త, సంఘ సేవకుడు, పాఠశాలలు లేని రోజుల్లో తను సొంతంగా పాఠశాలలు స్థాపించి అంటరానితనం, వివక్షపై ఎన్నో ఉద్యమాలు చేశారని.. ఆయన సేవలు మరువలేనివి అని మహాత్మా పూలే సేవలను కొనియాడారు.డివిజన్ కన్వీనర్ జిల్లా రాములు, ఆలిండియా సమతా సైనిక్ దళ్ సలహాదారులు నక్క వెంకటేశ్వర్లు, కొమ్ము రాజశేఖర్, జాజాల మురళి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండుగ సంబరాలకు పాలమూరు ముస్తాబు

**- రైతు పండగకి రైతులు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపు**



కల్వకుర్తి నవంబర్ 28 వార్త మిర్రర్ ప్రతినిధి:– కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతుల గురించి, వారికి అండగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడటం జరిగింది.రైతు పండుగ సంబరాలకు పాలమూరు ముస్తాబు అవుతుందని, ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ నెల 28,29, 30 న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన రైతు పండుగ సంబరాలకు జిల్లా కేంద్రం మహబూబ్ నగర్ ముస్తాబైంది.ఈ సందర్భంగా భారీ బహిరంగ సభకు 30 న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా చాలా చేస్తుంది. బిఆర్ఎస్ పార్టీ రైతుల గురించి మన ప్రభుత్వము పై చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టండి, ప్రతీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అని ఎమ్మెల్యే మాట్లాడటం జరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వములో కేసీఆర్ రైతులను చాలా మోసం చేశారు. రైతులకి ఋణమాఫీ చేయకుండా పదేళ్లు కాలయాపన చేసారు. చివరగా 30 వేల నుండి 40 వేల వరకు చేసారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వము వచ్చిన సంవత్సరం లోపే ఏక కాలంలో రాష్ట్రం అప్పుల్లో ఉన్న గాని 2 లక్షల వరకు రుణమాఫీ చేసి ప్రతీ రైతు కుటుంబంలో వెలుగును నింపిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు.30 న మహబూబ్ నగర్ లో జరిగే సీఎం బహిరంగ సభకు మన కల్వకుర్తి అసెంబ్లీ నుండి 10000 (పదివేలు) మంది (రైతులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు) వెళ్ళాలని ఈరోజు నుండి ప్రతీ ఒక్కరూ మి మి ఊరిళల్లో చెప్పాలని ఈ ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే చెప్పటం జరిగింది. మన ప్రభుత్వము రైతు ప్రభుత్వము ఈ నెలాఖరులోగా 2 లక్షల రుణాలు మాఫీ కానీ వారి అకౌంట్లో డబ్బులు పడుతావని ఎమ్మెల్యే చెప్పటం జరిగింది. రైతు పండుగ సంబరాలను ప్రతీ ఒక్కరూ విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరడం జరిగింది. చివరగా మన కల్వకుర్తికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ముఖ్యమంత్రి వర్యులు సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేయటం జరిగింది. త్వరలో మన తలకొండపల్లి మండలము ఖానాపూర్ గ్రామ శివారులో పాఠశాల పనులు జరుగుతాయని చెప్పటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కొంత మంది ముఖ్య నాయకులు కూడా మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డితో పాటు కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, కల్వకుర్తి కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లేపల్లి జగన్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి. కౌన్సిలర్లు లక్ష్మీ రాంరెడ్డి, ఏజాస్, రవీందర్.నాయకులు పోతేపల్లి సంజీవ్ యాదవ్, రాజేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ పురోగతికి ఆరాధ్యుడు మహాత్మ జ్యోతిరావు పూలే

**మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు**



మిర్యాలగూడ నవంబర్ 28:– (వార్త మిర్రర్) సమసమాజ స్థాపనకోసం, అణగారిన వర్గాల నిరంతరం కృషి చేసిన మహనీయుడు, ఆశాజ్యోతి, మహాత్మా జ్యోతిరావు పూలే అని మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు అన్నారు. పూలే వర్ధంతి కార్యక్రమాన్ని మిర్యాలగూడ పట్టణ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గురువారం పూలే చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పూలే సమాజంలో సగభాగమైన మహిళలు అభివద్ధి చెందకుండా సమాజం పురోగతి చెందదని పూలే నమ్మి స్త్రీలు విద్యావంతులు కావాలని భావించాడు. ఇతరులకు ఆదర్శంగా ముందు తన భార్య సావిత్రిని చదివించాడన్నారు. పూలే దంపతులు అనేక సంస్కరణలు చేపట్టి సామాజిక విప్లవానికి బాటలు వేసారన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, ఐక్యమత్యం, మానవత్వంతో కూడిన సమసమాజాన్ని కాంక్షించాడు పూలే. శూద్రులను, అతిశూద్రులను భావదాస్యం నుంచి విముక్తుల్ని చేయాలని భావించాడన్నారు. ప్రగతిశీల భావజాల వ్యాప్తికోసం పూలే సాహిత్యాన్ని, పత్రికారంగాన్ని ఎంచుకున్నాడన్నారు. 'గులాంగిరి, తృతీయరత్న, పౌరోహిత్యం బండారం, సార్వజనిక సత్యధర్మం, సేద్యగాడి చెర్నకోల, హెచ్చరిక ఎన్నో గ్రంథాలు రాసి, ప్రచురించార న్నారు. కార్మికుల, కర్షకుల సమస్యలు, బీదల బాధలు, సామాజిక ప్రజాస్వామ్యం సాధించటమే భారతదేశానికి ముఖ్యమని మహత్తర సందేశం ఇచ్చిన మహాత్మ జ్యోతిరావు పూలే తన గురువని భారత రాజ్యంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ ప్రకటించారని తెలిపారు. కుల వివక్షను ఎదిరించి బహుజనుల బతుకుల్లో వెలుగు రేఖలు ప్రసరింపజేసిన క్రాంతిజ్యోతి, వెట్టి బతుకుల్లో తొలిపొద్దు మహాత్మ జ్యోతిరావు పూలేకు జోహార్లు ఘనంగా నివాళులర్పించి ఆశయాలు సాధించేందుకు కృషి చేద్ధామని ఉద్ఘాటించారు.కార్యక్రమంలో డిసిఎంఎస్ నల్లగొండ జిల్లా వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, పట్టణ అధికార ప్రతినిధి పి.శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీ డి.వీరనాయక్, డి .ప్రకాష్ నాయక్, శ్రీను ,నాగునాయక్ , నాయకులు సైదానాయక్, శ్రీను కనిగిరి, వినోద్ నాయక్, ఫయాజ్, కృష్ణా నాయక్ ఉన్నారు.

# గురుకుల పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన

**ఎమ్మెల్యే బిఎల్ఆర్ బియ్యం నాణ్యంగా లేవు,**



మిర్యాలగూడ, నవంబర్ 28:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను గురువారం రాత్రి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ హాస్టల్ లోని రాత్రి భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకున్నారు.అనంతరం హాస్టల్ పరిసరాలు తిరిగి విద్యార్థులతో మాట్లాడారు.బియ్యం నాణ్యతగా లేవని నాణ్యమైన బియ్యాన్ని తీసుకొని రావాలని సూచించారు, మరోసారి ఇలాంటి బియ్యంతో భోజనం పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.హాస్టల్ లో టాయిలెట్స్ శుభ్రంగా లేవని ఇలా ఉండటం వల్ల దోమలు అధికమై విద్యార్థులు రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయి వెంటనే వాటిని శుభ్రపరచి ప్రతిరోజూ పారిశుద్ధ్యం చేయాలని హెచ్చరించారు.అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ మంచి విద్యను నేర్చుకొని తల్లి తండ్రులు గర్వపడే విధంగా అభివృద్ధి చెందాలన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు ఆహారం విషయంలో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఉండాలనికాస్మొటిక్, మెస్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు. మంచి ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉంటూ మంచిగా చదువుకోవాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులకు ఏదైనా స్టడీ మెటీరియల్స్ కావాలన్నా, స్టడీ చైర్స్ లాంటివి ఎలాంటి అవసరమున్నా తెలియజేయండి సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తానన్నారు. విద్యార్థులు ఇంకా మీరు చదువుకోవడానికి ఏవైనా సమస్యలున్నా నాకు నేరుగా ఫోన్ చేసి చెప్పవచ్చుని అన్నారు.ప్రతీ విద్యార్థి 100 శాతం మార్కులు తెచ్చుకొని గ్రేడ్ 10 సాధించి కుటుంబ సభ్యులు, గురువులు గర్వపడేలా చేసి మిర్యాలగూడకు పేరు తీసుకొని రావాలని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బ్రదర్స్ పాల్గొన్నారు..

# దేవరకొండ లో మీ సేవతో కుమ్మక్కైన ప్రభుత్వ అధికారులు

**జనన ధ్రువీకరణ దరఖాస్తు ఆ "మీసేవ"కే చెల్లింది**

**సొంతంగా ధ్రువీకరణ పత్రం పొందాలంటే కాళ్ల చెప్పులు అరగాల్సిందే**

**మధ్యవర్తితో ధ్రువీకరణ పత్రం పొందాలంటే రేటు సపరేటు**

**అమాయక ప్రజల అవసరాన్ని సొమ్ము చేసుకుంటున్న మీసేవ నిర్వాహకులు అధికారులు**






దేవరకొండ నవంబర్ 28 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణంలో మీసేవ నిర్వాహకుల ఆగడాలకు అంతులేకుండా పోతుంది. సంబంధిత కార్యాలయాల్లో కిందిస్థాయి ఉద్యోగుల నుండి ఉన్నత స్థాయి ఉద్యోగుల వరకు కమిషన్ల కోసం కక్కుర్తి పడి అమాయకుల కష్టాన్ని సొమ్ము చేసుకుంటున్న మీసేవ నిర్వాహకులు,అధికారులు.సులభంగా వేగంగా అనే నినాదంతో ఆన్లైన్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు మీ సేవ కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ నిరక్షరాశుల అమాయకత్వాన్ని వారి అవసరాన్ని ఆసరాగా చేసుకుని మామూళ్ల దందాలకు తెర లేపారు. ప్రధానంగా ప్రతి సామాన్య మానవుడికి అవసరం ఉన్న సర్టిఫికెట్లు జనన మరణ కులం ఆదాయం నివాసం భూములకు సంబంధించిన ముటేషన్లు పాసు పుస్తకాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు ఇలా ప్రతిదానికోసం మీసేవ కేంద్రాల గడప తొక్కాల్సిందే. మీసేవ కేంద్రంలో దాదాపుగా 500 రకాల సేవలు ఉన్నప్పటికీ వాటిలో ప్రధానంగా జనన మరణ కులం ఆదాయం వంటి సర్టిఫికెట్ల కోసం మీసేవ కేంద్రాల వద్దకు వచ్చే వారి సంఖ్య ఎక్కువ. ప్రధానంగా తప్పనిసరిగా జనన మరణ కులం ఆదాయం సర్టిఫికెట్ల కోసం ప్రజలు మీసేవ కేంద్రాలకు వెళ్లి వారి పనిని వారు మధ్యవర్తి లేకుండా వారి యొక్క పనిని పూర్తి చేసుకునే అవకాశం ఏకోసానా లేదు. కుటుంబంలో వ్యక్తికి జనన ధ్రువీకరణ పత్రం అవసరం ఉండి అప్లికేషన్ చేసుకోవాలనుకునే వ్యక్తి దేవరకొండ పట్టణంలో సుమారుగా 4,5 మీ సేవలు ఉండగా వాటికి భిన్నంగా ప్రభుత్వ కార్యాలయాలకు అనుసంధానంగా ఉన్న మీ సేవకే ప్రాముఖ్యత ఎక్కువగా ఉంటుంది. కానీ మిగతా మీ సేవలలో జనన ధ్రువీకరణ పత్రాల అప్లికేషన్ కూడా తెలియకపోవడం ఆశ్చర్యకరమైన విషయం.జనన ధ్రువీకరణ కోసం సంబంధిత కార్యాలయాల మీసేవ కేంద్రాన్ని ఆశ్రయించినప్పటికీ తమ వద్ద ఈ అప్లికేషన్ చేయరాదని వాటికి సపరేట్గా ఒక మీసేవ పని చేస్తుందని ఆ మీసేవ నిర్వాహకులు తెలపడం గమనార్హం. ఇలా ప్రతి చోట ప్రతి నోట సంబంధిత కార్యాలయాల మీ సేవకు ప్రాముఖ్యత ఇవ్వడంతో ఇదే అదునుగా కార్యాలయ సంబంధిత అధికారులతో మీసేవ నిర్వాహకులు కుమ్మక్కై ఒక జనన ధ్రువీకరణ పత్రం కోసం సుమారుగా ప్రభుత్వ లెక్కల ప్రకారం 100 నుండి 500 రూపాయల ఖర్చు అవుతుంది. కానీ వాటికి భిన్నంగా ప్రజల అవసరాన్ని అవకాశంగా మార్చుకొని సంబంధిత కార్యాలయా మీసేవ నిర్వాహకులు అధికారులతో కుమ్మక్కై జనన ధ్రువీకరణ పత్రం కోసం సుమారుగా 2500 నుండి 3500 వరకు డబ్బును వసూలు చేస్తున్నారు. వసూలు చేసిన వాటిల్లో ఒక్కొక్క అప్లికేషన్ గాను సంబంధిత అధికారులకు అందాల్సిన ముడుపులను అందజేస్తూ ధ్రువీకరణ పత్రం అవసరమైన వ్యక్తికి దాదాపుగా నెల రోజుల గడువును ఇస్తున్నారు. ఇలా రోజువారీగా మీసేవ నిర్వాహకులతో పాటు సంబంధిత కార్యాలయాల చుట్టూ జనన ధ్రువీకరణ మరణ ధ్రువీకరణ పాసుపుస్తకాల మోటేషన్లు రికార్డుల పత్రాల విషయంలో మధ్యవర్తులు అమాయకుల ప్రజల అవసరాన్ని సొమ్ము చేసుకుంటూ వెయ్యి రూపాయలకు తగ్గకుండా అధికారులకు లంచాలు తినిపించి అమాయకుల ప్రజల నుండి వారి అవసరాన్ని సొమ్ము చేసుకుంటూ అమాయక ప్రజలను మోసం చేస్తూ అధికారులను ధనంతో కొనేస్తున్నారు. జనన ధ్రువీకరణ పత్రం కోసం దేవరకొండ పట్టణంలో ఏ మీ సేవలో ఈ ధ్రువీకరణ అప్లికేషన్ తెలియక పోవడానికి ముఖ్య కారణం సంబంధిత కార్యాలయ మీసేవ కారణం. కనీసం అప్లికేషన్ కూడా తెలియని దీన స్థితిలో మిగతా మీసేవ నిర్వాహకులు ఉండడం ఒకవేళ ధ్రువీకరణ పత్రం కోసం ఎవ్వరికీ ఎటువంటి లంచాలు ఇవ్వకుండా మధ్యవర్తే లేకుండా అప్లికేషన్ చేసుకున్న వ్యక్తి ధ్రువీకరణ పత్రం పొందాలంటే మానసికంగా కృంగిపోయి కాళ్ల చెప్పులు అరగాల్సిన పరిస్థితి వస్తుంది. కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు వారికి విలువైన సలహాలు సూచనలు ఇవ్వకుండా హామీ సేవకి వెళ్ళండి అంతా వాళ్లే చూసుకుంటారు అని ఉచిత సలహాలు మాత్రం ఇస్తూ ఉన్నారు. ఆ మీ సేవకి వెళ్లి దండాలు దస్కాలు పెట్టి బతిమిలాడి వారి అనుకున్నంత నగదును వెంటనే ఇస్తేనే వారు అనుకున్న పత్రం వీలైనంత త్వరగా ప్రభుత్వ సంబంధిత అధికారులు జారీ చేస్తారు. ముఖ్యంగా అత్యవసరమైన పత్రానికి మీసేవ నిర్వాహకులు ప్రభుత్వ సంబంధిత అధికారులు ప్రభుత్వ ఉన్నత స్థాయి అధికారులకు ప్రత్యేక నజరానాను అందజేయాల్సిందే.అమాయక ప్రజలను మోసం చేస్తూ వారి అవసరాన్ని ఆసరాగా చేసుకొని వారి వద్ద అవసరానికి మించి ధనాన్ని వసూలు చేస్తున్న మీసేవ నిర్వాహకులకు మీసేవ నిర్వాహకులు ఇచ్చే లంచాలకు కొమ్ముకాస్తున్న అధికారులను సంబంధిత ఉన్నతాధికారులు చూసి చూడనట్లుగా ఉంటున్నారా లేక వారి కందాల్సిన ముడుపులు అందడంతో పట్టణంలోని ఆ ఒక్క మీసేవకే ఎందుకు అంత ప్రాముఖ్యత ఇస్తున్నారు సంబంధిత అధికారులకే ఎరుక..ఇది ఇలానే ఉంటే రాబోవు రోజులలో దేవరకొండ పట్టణంలో ఆ మీసేవ బహిర్గతంగా మధ్యవర్తులు ధ్రువీకరణ పత్రానికి ఒక రేటును ఫిక్స్ చేసి నిరుపేదల కష్టాన్ని సొమ్ము చేసుకుంటున్న మీసేవ నిర్వాహకులను సంబంధిత అధికారులు వారి ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా లేక చూస్తూ ఉండిపోతారా అన్నది ప్రశ్నార్థకరం..




## జిల్లా స్థాయి చెక్ ముకి టాలెంట్ టెస్ట్ లో డిండి విద్యార్థులు ప్రతిభ

డిండి నవంబర్ 28 వార్త మిర్రర్

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెక్ ముకి జిల్లా స్థాయి పోటీలు గురువారం నల్లగొండ డైట్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. దీనికి సంబంధించిన ప్రశ్నపత్రాలు జనవిజ్ఞాన వేదిక కార్యదర్శి ఆవిష్కరించడం జరిగింది. ఇందులో రెసిడెన్సియల్ స్థాయిలో, టీజీ ఎంఎస్ గుండ్ల పల్లి విద్యార్థులు,హర్ష వర్ధన్ రెడ్డి, సిరి,భగవంత్ జిల్లా స్థాయి లో ప్రథమ బహుమతి పొంది,రాష్ట స్థాయి కిఎంపిక కావడం జరిగింది. ఎంపికైన విద్యార్థులందరికీ జేవివి సభ్యులు అభినందనలు తెలియజేశారు .మాట్లాడుతూ సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని , అదేవిధంగా దేశాన్ని సైన్స్ వైపు, ప్రగతి వైపు నడిపించాలని, మూఢనమ్మకాలను నమ్మకూడదని వారు తెలిపారు.ఈకార్యక్రమంలో రమణారెడ్డి,జేవివి రాష్ట్ర కార్యదర్శి, డైట్ ప్రిన్సిపాల్ నరసింహ,చెన్నయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాప్రాలో ఘనంగా మహాత్మా జ్యోతీరావ్ పూలే వర్ధంతి



కాప్రా,వార్త మిర్రర్,నవంబర్ 28:సైనిక్ పురి చౌరస్తాలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే చేసిన కృషిని కొనియాడారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం నడుస్తోందని,సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని బీసీల అభివృద్ధి,సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు.బీసీ కుల గణన చేపట్టి అభినవ పూలేగా సేవ చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి,చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్ ధన్ పాల్ రెడ్డి,స్థానిక నాయకులు విఠల్ నాయక్,పూర్ణ యాదవ్, కొబ్బనూరి నాగశేషు,పవన్ కుమార్,పీ.మల్లారెడ్డి, బాబూరావ్ ,శ్రీకాంత్ గౌడ్,టి శ్రీకాంత్,జి. సత్య నారాయణ, టి.శ్రీహరి,నాగరాజు,సంతోష్ చారి, మురళి,ఆకుల సంతోష్,మనోజ్ కుమార్, అరుణ్ కిరణ్,సతీష్ యాదవ్,షాబుద్దీన్,కేశెట్టి ప్రసాద్,శ్రీకాంత్ రెడ్డి,భూపాల్ రెడ్డి,అజీజ్, వెంకట రెడ్డి,సీతారాం రెడ్డి, బత్తుల శ్రీకాంత్ యాదవ్,గోపాల్ యాదవ్,శ్రీనివాస్, వెంకట్ గౌడ్, ముస్తాక్,రమ,కప్పర సాయికిరణ్ గౌడ్, నెమలి అనిల్,బొంగుని ఉమేష్ గౌడ్,జమీల బేగం, కోయిగూడ బాలరాజ్ కిట్టు,పసిద్దీన్,మనోహర్,ఉపేందర్ రెడ్డి,జానీ బాయ్,వర్మ,శ్రీనివాస్ రెడ్డి,శైలజ,సోనీ,లక్ష్మి, శ్రావణి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత పద్మ సమైక్య జిల్లా మీడియా అధ్యక్షులుగా శిరందాసు వెంకటేశ్వర్లు



దేవరకొండ నవంబర్ 28 వార్త మిర్రర్ ::::::

చేనేత పద్మ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాలనుసారం చేనేత పద్మ సమైక్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తీరందాసు వేణుగోపాల్ గురువారం నాడు నల్లగొండ జిల్లా మీడియా అధ్యక్షులుగా దేవరకొండ పట్టణానికి చెందిన శిరందాసు వెంకటేశ్వర్లు ను నియమించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం నల్లగొండ జిల్లా మీడియా అధ్యక్షులుగా ఎన్నికైన శిరందాసు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పద్మశాలి జాతి చైతన్యం కోసం చేనేత పరిరక్షణ కోసం అహర్షలు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులుకొండ రామమోహన్ నేత, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తీరం దాసు వేణుగోపాల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.




## స్వర్గీయ వానపల్లి రవికుమార్ గారి 57వ జన్మదిన సందర్భంగా

విశాఖపట్నం వార్త మిర్రర్

పెదవాల్తేరులో ఎడియన్ స్పోర్ట్స్ మానసిక వికలాంగుల స్కూల్లో పండ్లు మరియు పుస్తకాలు వానపల్లి పణి కుమారి వారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బైరెడ్డి పోతన్న రెడ్డి ,బొట్ట వెంకటరమణ,పి.వాసు, మద్ది శ్రీనివాస్, చింతపల్లి సూర్యనారాయణ, మామిడి సురేష్,నారు గోపి,అప్పన్న , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## సెవెన్ హిల్స్ హాస్పిటల్ చేస్తున్న కార్మిక వ్యతిరేక చట్టం వెంటనే అరికట్టి కార్మికులకు తగిన న్యాయం చేయాలని

విశాఖపట్నం వార్త మిర్రర్ ఎంజైమ్ 7హిల్స్ హాస్పిటల్ కార్మికులు ఒక్కరోజు నిరాహార దీక్షలో భాగంగా ఈరోజు జీవీఎంసీ గాంధీ బొమ్మ దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ గత ఏళ్ళకొద్దీ ఎంజీఎం హాస్పిటల్ యాజమాన్యం కార్మికులపై ఉక్కు పాదం మోపుతూ బ్రతుకులను అతలాకుతలం చేస్తుంది ఈ విషయంపై లేబర్ డిపార్ట్మెంట్లో కలెక్టర్ ఆఫీసులో ఫిర్యాదులు చేయడం జరిగింది, గాని లేబర్ డిపార్ట్మెంట్ ఎటువంటి చర్యలు తీసుకోలేదు గతంలో సిఐటియు నాయకులు ఎంజీఎం 7 హిల్స్ హాస్పిటల్ యొక్క కార్మికులు యొక్క సర్వే లీవ్ రికార్డ్స్ సర్వీస్ రూల్స్ స్టాండింగ్ ఆర్డర్స్ పరిశీలించమని ఫిర్యాదు చేసినప్పటికీ లేబర్ డిపార్ట్మెంట్ నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం ఇప్పుడు హాస్పిటల్లో వారు ఆ రికార్డులను తగలబడిపోయాయినీ చెప్పటం లేబర్ డిపార్ట్మెంట్ సెవెన్ హిల్స్ యాజమాన్యంతో అనుమానాలకు త్రోవతీస్తుంది ఈ విషయంలో ప్రభుత్వం దివచ్చి లేబట్టి డిపార్ట్మెంట్ ముందుగా పరిశీలించి అక్కడ అధికారులపై చర్య తీసుకోవాలి సెవెన్ హిల్స్ హాస్పిటల్ చేస్తున్న కార్మిక వ్యతిరేక చట్టం వెంటనే అరికట్టి కార్మికులకు తగిన న్యాయం చేయాలని సిఐటి నాయకులు కే చంద్రశేఖర్ చంద్రమౌళి సుబ్బారావు వై రాజు తదితర నాయకులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.